క్లుప్తంగా

'సీఎం కప్'లో మెరిసిన జిల్లా క్రీడాకారులు



మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రస్థాయిలో సీఎం కప్ క్రీడోత్సవాల్లో మానుకోట జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు బాలికల విభాగంలో వాలీబాల్‌లో ద్వితీయస్థానం సాధించి సిల్వర్ మెడల్, జిమ్నాస్టిక్స్‌లో మహిళా విభాగంలో రజతం, కాంస్య పతకాలు సాధించారు. వీరికి ఎమ్మెల్సీ గుత్త సురేందర్‌రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గజ్జెల ఆంజనేయులు కప్పు, ప్రశాంస పత్రాలను బుధవారం అందజేశారు. కోచ్‌లు గీత శ్యాంబాబు, చాంప్లానాయక్, నిర్మల, క్రీడాకారులను అభినందించారు.

రక్తదానం చేసి ప్రాణ దాతలుగా మారాలి



తొర్రూరు: రక్తదానం చేసి ప్రాణ దాతలుగా మారాలని ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు. మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు సిరికొండ విక్రమ్‌కుమార్, ప్రతినిధులు పయ్యావుల ప్రవీణ్, ఎండీ మాలిక్, షరీఫ్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత



మరిపెడ రూరల్: మరిపెడ మండలం బాల్నిధర్మారం రెవెన్యూ పరిధిలోని లచ్చతండా గ్రామ పంచాయతీ శివారు సోమ్లతండాకు చెందిన గుగులోతు విజయ్ గత ఏడాది ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తన రెండు చేతులు కోల్పోయాడు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ. 3.92 లక్షల చెక్కును ఎంపీపీ గుగులోతు అరుణ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, సర్పంచ్ బిక్కునాయక్ ఎస్ఈ నరేష్, డీఈ మధుసుదన్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కేసముద్రం: ఖమ్మంలో జూన్ 5, 6వ తేదీలలో నిర్వహించనున్న పీవైఎల్ రాష్ట్ర 2వ మహాసభల వాల్‌పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు శివారపు శ్రీధర్ మాట్లాడుతూ.. బ్రాహ్మణీయ హిందుత్వం ఎలా ఉంటుందో పార్లమెంట్ భవన ప్రారంభమే అందుకు నిదర్శనమని విమర్శించారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, రాజు, అనిల్, రాజు పాల్గొన్నారు.

నిలిచిన తాగునీటి సరఫరా

గార్ల: మండలంలోని చిన్నకిష్టాపురం పంచాయతీలో 4రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు దాహార్తి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సురేష్‌నాయక్ సంబంధిత అధికారులపై మండిపడ్డారు. మంగళవారం ఆయన మాట్లాడారు. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు తరుణ్, శంకర్, రమేష్, ఉదయ్, శివ, అనిల్ పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి

మహబూబాబాద్: విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంక్ సాధించాలని హెడ్‌పోస్ట్‌మాస్టర్ పి.రాంచందర్, సీపీసీ మేనేజర్ కోట సుధాకర్ అన్నారు. స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో బుధవారం తపాలా శాఖ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎల్.సైదానాయక్ కుమారుడు నిఖిల్ ఐఐటీ– జేఈఈ 2023 ఫలితాలలో 82 వ ర్యాంక్ సాధించగా సిబ్బంది నిఖిల్‌కు పుష్పగుచ్ఛం అందచేసి అభినందించారు. డీపీఎం రవి, ప్రభాకర్ పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టకు బస్సు సర్వీసు ప్రారంభం

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ డిపో నుంచి జగద్గిరిగుట్టకు ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును నేటినుంచి ప్రారంభమవుతుందని ఆర్టీసీ డీఎం జె.విజయ్ బుధవారం తెలిపారు. డిపో నుంచి ఉదయం 5 గంటలకు ప్రారంభమై తొర్రూర్, తిరుమలగిరి, మోత్కూరు మీదుగా జగద్గిరిగుట్టకు 11 గంటలకు చేరుకుంటుందన్నారు. తిరిగి అదే రూటులో జగద్గిరిగుట్టలో 11.15 గంటలకు ప్రారంభమై మానుకోటకు సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుందన్నారు .

బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని నిరసన

నెహ్రూసెంటర్: మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, భారత క్రీడా సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా కేసముద్రం సంయుక్త కార్యదర్శి కె.భాస్కర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వేధింపులకు గురి చేస్తున్నారని మహిళ రేజర్లు ఢిల్లీ నడిరోడ్డుపై ధర్నాలు చేస్తుంటే మోదీ సర్కార్ చర్యలు తీసుకోకుండా ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశించారు. సమావేశంలో రాధా, శంకరయ్య, వెంకన్న, బాలు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

కొత్తగూడ: మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్‌ను వెంటనే అరెస్టు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని పాలడుగు కృష్ణ స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికైనా బ్రిజ్ భూషన్‌ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. రెజ్లర్లకు మేధావులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు పార్టీలకతీతంగా అండగా నిలవాలని కోరారు.



బయ్యారం: నిరసన తెలుపుతున్న ఐద్వా సంఘం మహిళలు



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి, తదితరులు

బయ్యారం: దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తున్న రెజ్లర్లపై దాడులను నిరసిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని జగ్గుతండాలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత మాట్లాడుతూ.. రెజ్లర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ, బుజ్జమ్మ, సైదమ్మ, వీరమ్మ, పద్మ, మణి, అలివేలు, కళ్యాణి, మాధవి, సత్యవతి పాల్గొన్నారు.

ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం

గార్ల: ప్రపంచ పొగాకు దినోత్సవం పురస్కరించుకొని ముల్కనూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యులు, వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి పీహెచ్‌సీ డాక్టర్ అవినాష్ మాట్లాడారు. పొగాకు వాడటం వలన అత్యంత ప్రమాదమైన శ్వాసకోశ, కేన్సర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో పొగాకు రహిత సమాజం నిర్మించాలన్నారు. పొగాకుతో తయారయ్యే ధూమపానం, గుట్కాలు వాడటం మానేయాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సాజియా, హెచ్ఈఓ శ్రీహరి, హెచ్ఎస్‌లు ఇస్మాయిల్ బేగ్, రాధాకృష్ణ, పద్మ, బుజ్జమ్మ, ఏఎన్ఎంలు లలిత, పార్వతి, ఆవవర్కర్లు పాల్గొన్నారు.

గూడూరు: పొగాకుతో తయారయ్యే బీడి, సిగరెట్ తాగడం వల్ల వ్యాధినిరోధక శక్తి తగ్గి గొంతు, నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి రోగాలు వస్తాయని, పొగాకు తాగడం మానుకోవాలని దంత వైద్యుడు భరత్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో బుధవారం పొగాకు వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని ఆస్పత్రికి వచ్చిన రోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ వీరన్న, సిబ్బంది పాల్గొన్నారు.



గార్ల: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

నర్సింహులపేట: తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని జగ్గుతండా, కొత్త తండా, చింతల్‌తండా, గోపతండా, స్టేజీతండా, పెద్దనాగారం, పెద్దనాగారం స్టేజీలలో బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వ్యవసాయ భూముల వద్దకు వెళ్లాలంటే ఇబ్బంది అవుతుందని, ఎస్సారేస్పీ కాల్వపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని గోపతండాకు చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను నిలదీశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ టీకుల సుశీల, వైస్ ఎంపీపీ దేవేందర్, సర్పంచ్‌లు హోలీ, లక్ష్మి, కళమ్మ, సామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు నాయకీ, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏఈ పాండు, డీఈ నర్సింగ్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

ప్రాంతీయ శిక్షణ మేనేజర్‌గా ఆనంద్‌కుమార్

మహబూబాబాద్: ఖమ్మం జిల్లాలోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల నిర్వహణ సంస్థ రీజినల్ సెంటర్‌ఫర్ ట్రైనింగ్ ప్రాంతీయ శిక్షణ మేనేజర్‌గా ఆనంద్‌కుమార్‌ను బుధవారం నియమించారు. కాగా ఆనంద్‌కుమార్‌ను మూడు జిల్లాలకు(ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్) మేనేజర్‌గా ఆసంస్థ డైరెక్టర్ జనరల్ నియమించారని అధికారులు తెలిపారు.

బొడ్రాయి వేడుకలు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం బాలృతండా గ్రామ పంచాయతీ పరిధిలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్రలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జర్పుల కాలునాయక్, సర్పంచ్ జర్పుల స్వాతి, ఎంపీటీసీ అజ్మీర జిక్కినారాయణ, ఉపసర్పంచ్ హరి, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన వేడుకలు బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ నీలం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి



దంతాలపల్లి: మాట్లాడుతున్న అల్వాల వీరయ్య

దంతాలపల్లి: మండలం అకాల వర్షాలతో తడిసిన రైతుల ధాన్యం గింజలనుప్రభుత్వమే కోతలు లేకుండా కొనుగోలు చేయాలని సీపీఐఎం మానుకోట జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రెండునెలలు కావస్తున్న కాంటాలు నిర్వహించటం లేదన్నారు. ధాన్యాన్ని వెంటనే తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బండి శ్రీను నామకులు మోహన్, వీరభద్రచారి పాల్గొన్నారు.

మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

కేసముద్రం: అకాలవర్షాలతో తడిసిన ధాన్యం, మక్కలను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పలు కొనుగోలు కేంద్రాలను సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు.

మరిపెడ: రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బానాల రాజన్న అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు తక్షణమే డబ్బులు అందించేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతచారి, పుల్లూరి దేవయ్య, ఉప్పలయ్య తదితరులున్నారు.

రైతులను ఆదుకోవాలి

బయ్యారం: వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు బుధవారం డిమాండ్ చేశారు.

కేంద్ర పథకాలపై ప్రచారం నిర్వహించాలి



మాట్లాడుతున్న రాంచందర్‌రావు

తొర్రూరు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్యతో కలిసి రాంచందర్‌రావు మాట్లాడారు. బీజేపీ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా జూన్ 30వ తేదీ వరకు మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఊరూరా జెండా పండుగ జరపాలి

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన జిల్లాలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలు చేయాలని డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భరత్‌చందర్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్యా మురళీనాయక్ మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీన జెండా పండుగ వేడుకలు జరపాలని నిర్ణయించామన్నారు. వేడుకలను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోతురాజు రాజు, నాయకులు నారాయణ, భూక్యారాంచంద్రు నాయక్, సురేష్, సారయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి

మంత్రి చొరవతో చెరువుల అభివృద్ధి



పనులను ప్రారంభిస్తున్న శ్రీనివాస్

తొర్రూరు రూరల్: మంత్రి దయాకర్‌రావు చొరవతో మండలంలోని చెరువులు అభివృద్ధి చెందాయని జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు ప్లాట్ ఫారం అభివృద్ధికి చిన్న నీటి పారుదల శాఖ నుంచి రూ. 6.45 లక్షలు మంజూరయ్యాయి. సదరు పనులను బుధవారం గ్రామ చెరువు వద్ద సర్పంచ్ పోసాని పుష్పలీలతో కలిసి జెడ్పీఫ్లోర్ లీడర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధీకొండ యాకన్న, నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కొమ్ము రాములు, ధీకొండ బాలకృష్ణ, సోమయ్య, రవి పాల్గొన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను పండుగను తలపించే విధంగా నిర్వహించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, పీఏసీఎస్ చైర్మన్లు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

దంతాలపల్లి: దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ ఒలాద్రి ఉమా అన్నారు. బుధవారం మండలంల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రైతుసమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, తహసీల్దార్ శివాని, ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.



మహబూబాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మరిపెడ రూరల్: విద్యుత్ కార్యాలయాల్లో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ నరేష్ ఆ శాఖ డివిజన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎడ్జెర్ల సబ్‌స్టేషన్‌ను ఎస్ఈ పరిశీలించారు. డీఈ మధుసుదన్, ఏడీఈ లోక్‌నాథ్‌రెడ్డి, ఏఈ పావని పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పశువుల మృతి

గూడూరు: మండలంలోని తేజావత్ రాంసింగ్‌తండాలో రైతు భూక్య యాకూబ్ చెందిన పాడి ఎద్దు బుధవారం ఉదయం మేత కోసం తండా శివారుకు వెళ్లింది. అక్కడే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఉన్న ఎర్త్‌వైర్‌ను తాకడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు విలపించాడు.

గార్ల: మండలంలోని బుద్దారం పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన భూక్యా హర్యాకు చెందిన ఆవును ఉదయాన్నే మేతకు వదిలాడు. గ్రామ సమీపంలోని పొలాల్లో తెగి పడిన విద్యుత్ తీగను తాకడంతో షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందింది. ఆవు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నారు.

తొర్రూరు రూరల్: మండలంలోని సోమారపు కుంట తండాకు చెందిన బానోతు బోడ్యా అనే రైతు తండా శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఎద్దును మేపుతుండగా ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగిలి విద్యుత్ షాక్‌కు గురై పశువు అక్కడికక్కడే మృతి చెందింది.



గూడూరు: రాంసింగ్‌తండాలో..

సంక్షిప్త సమాచారం

విత్తనాల విక్రయం ప్రారంభం

బయ్యారం: రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా సరఫరా చేసిన జీలుగ, జనుముల విత్తనాల విక్రయంను బుధవారం బయ్యారం సొసైటీలో ప్రారంభించారు. 30కేజీల జీలుగలను రూ.842.70, 40 కేజీల జనుమును రూ.1224.80 విక్రయించనున్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి, డైరెక్టర్లు నాగమణి, యశోద, సీతారాంరెడ్డి, శ్రీను, సీఈఓ సురేందర్ పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

నెల్లికుదురు: విద్యార్థి, యువకుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు చైతన్య ఆవేదన వ్యక్తం చేశాడు. ఈనెల 5, 6న ఖమ్మంలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలో విష్కరించారు. ఈ కార్యక్రమయంలో సూర్యప్రసాద్, శ్రీకాంత్, కృష్ణ, మంగీలాల్, సమ్మయ్య, నవీన్, నరేష్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం

కురవి: మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో బుధవారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీనివాసరావు, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్షలు జరిగాయి. కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, కార్మికులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కేసముద్రం: నర్సంపేటలో జూన్ 4,5,6 వ తేదీలలో జరగనున్న ఎంసీపీఐ(యూ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న తెలిపారు. బుధవారం సమావేశాల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి

తొర్రూరు: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రజాపంథా కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 12 వరకు మండల, డివిజన్ కేంద్రాల్లో దీక్షా దివస్ పేరిట నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. అనంతరం దీక్షా దివస్ కరపత్రాలను పార్టీ నాయకులు ఆవిష్కించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నవీన్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

దంతాలపల్లి: సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షా దివస్‌ను జయప్రదం చేయాలని తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముజపల్లి వీరన్న అన్నారు. మండల కేంద్రంలో దీక్షా దివస్ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు.

సన్మానం

మరిపెడ: మరిపెడ మండల కేంద్రంలోని పశువైద్యశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తున్న గుగులోతు లచ్చిరాంనాయక్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెటర్నరి అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

గూడూరు: మండలంలోని చక్రుతండాలో బుధవారం నూనావత్ మల్సూర్ (38) అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి రూ. 2వేల ఆర్థికసాయం అందజేశారు. ఉపసర్పంచ్ బానోతు లింబా, వార్డు సభ్యులు నరేష్, లక్ష్మి పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

బయ్యారం: మండలంలోని పలు పాఠశాలల్లో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థుల కోసం బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణా తరగతులు బుధవారం ముగిశాయి. కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌చార్జ్ లింగరాజు, హెచ్ఎం విజయకుమారి, ఏఎంఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ధనుంజయ, వీరన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

4న బహిరంగ సభ

కొత్తగూడ: ఎస్సీ వర్గికరణ డిమాండ్ చేస్తూ జూన్ 4న వరంగల్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ జిల్లా నాయకుడు మిడుతపల్లి యాకయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌సాగర్, డేవిడ్‌పాల్, వెంకి, రవి, రాంచందర్, మహేష్ పాల్గొన్నారు.

వాహనాలకు బ్లాక్‌ఫిల్మ్ అంటిస్తే చర్యలు

తొర్రూరు: వాహనాలకు బ్లాక్‌ఫిల్మ్ అంటిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో వాహన తనిఖీలు చేపట్టారు. బ్లాక్ ఫిల్మ్ అంటించుకున్న వాహనదారులకు సూచనలు చేసి వాటిని పోలీసులు తొలగించారు. పలువురికి జరిమానాలు విధించారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా రాజశేఖర్



గార్ల: మండల బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడిగా ఎడ్ల రాజశేఖర్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఠాకూర్ జశ్వంత్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

ఈఎంఆర్ఎస్‌లో సీట్లు సాధించిన విద్యార్థినులు




కురవి: ఏకలవ్య గిరిజన మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం జరిగిన ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలు బుధవారం వెల్లడయ్యాయి. కాకులబోడు తండాకు చెందిన విద్యార్థులు నిహారిక, స్వప్న సీట్లు లభించినట్లు హెచ్ఎం వి.మధు తెలిపారు. వీరన్న, అలకానంద, వరలక్ష్మిలకు గురుకుల పాఠశాలలో సీట్లు లభించినట్లు ఆయన తెలిపారు.

ఆర్థికసాయం

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌కి చెందిన 2001–02 ఎస్సెస్సీ బ్యాచ్‌కి చెందిన బైరు వనిత, ఆమె భర్త కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందారు. దీంతో ఒంటరైన కుమారుడు, కుమార్తెకు బుధవారం ఇనుగుర్తి జెడ్పీఎస్ఎస్‌లో పూర్వ విద్యార్థులు రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సునీల్, మధు, సుధాకర్, రజినికాంత్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



పెద్దవంగర: పశువులను కాసేందుకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బుధవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన పబ్బతి సోమయ్య అదే గ్రామంలోని ఓ యజమాని వద్ద పశువులు కాపరిగా పనులు చేస్తు భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం పశువులు కాసేందుకు వెళ్లి భోజనానికి వచ్చాడు. భోజనం అనంతరం తిరిగి మధ్యాహ్నం యాథావిధిగా 3గంటల సమయంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో భార్య పబ్బతి స్వాతి పోలీసులను ఆశ్రయించింది. కాగా ఆమె ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

మహబూబాబాద్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని రాంసింగ్ తండాకు చెందిన బానోత్ అచ్చమ్మ (50) అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా బ్రెయిన్ సర్జరీ చేశారు. మళ్లీ ఈనెల 24వ తేదీన చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఇక్కడే ఐసీయూలో చికిత్స పొందుతూ అచ్చమ్మ మృతిచెందింది. ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్‌మార్టం అనంతరం వారికి అప్పగించినట్లు రూరల్ ఎస్సై రాంచరణ్ తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని మొట్ల తండ గ్రామ సర్పంచ్ బానోత్ సుమన్ పై దాడి ఘటనలో వద్రె మహేష్, మరికొంతమందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని రూరల్ ఎస్సై బి.రాంచరణ్ బుధవారం రాత్రి తెలిపారు. మహేష్, మరికొంతమంది సర్పంచ్ సుమన్ పై దాడి చేసి చెప్పుతో కొట్టడంతోపాటు కులం పేరుతో దూషించారని బాధితుడు ఫిర్యాదు చేశాడన్నారు.

అగ్నికి ఆహుతైన పల్లెప్రకృతి వనం

దంతాలపల్లి: మండలకేంద్రంలో పల్లె ప్రకృతివనం ఆదివారం అగ్నికి ఆహుతి అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అందులో ఉన్న దాదాపు 60 శాతం మొక్కలు కాలిపోయాయి. సంబంధిత అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. ప్రకృతివనం మధ్యలో నుంచి ఉన్న విద్యుత్ తీగలు గాలికి ఒకదానికొకటి తగలడంతో నిప్పు రవ్వలు ఏర్పడి ప్రకృతి వనం కాలిపోయిందన్నారు.